


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 22 | ఆగస్టు | 2025 | పేజీలు : 19


# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రతి నిరుపేద కుటుంబానికి

ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో కొత్త రేషన్ కార్డులు

ప్రణాళిక బద్ధంగా జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తా

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, ఆగస్టు 21 ,మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5 కోట్ల 87 లక్షల మిగతా 2లో..



# పల్లెల్లో పనుల జాతర

నేటి నుంచి

ప్రారంభించేందుకు

అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రారంభోత్సవాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 21, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ పల్లెల్లో పనుల జాతర కార్యక్రమం చేపట్టింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేటి నుండి (శుక్రవారం) పనుల జాతర -2025 కార్యక్రమం చేపట్టేందుకు పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖలు ఏర్పాట్లు సిద్ధం చేశాయి. కలెక్టర్ల ఆదేశాల మేరకు పనుల జాతర -2025 నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామి పథకం తో పాటు , వాటర్ షెడ్ పథకం, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ , స్వచ్ఛ భారత్ వంటి విభాగాల్లో చేపట్టిన , చేపట్టనున్న పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజ లు నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. పనుల జాతరలో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ, శానిటరీ కాంప్లెక్స్ , ఇందిరా మిగతా 2లో..



# జాతర రూపు రేఖలు మార్చుతాం

శాశ్వత పనులు చేపడతాం

జంపన్న వాగు,రోడ్ల వెడల్పు

12, వేల మంది పోలీస్ సిబ్బంది

మేడారం జాతరపై మంత్రి సీతక్క

ములుగు సూర్య ప్రతినిధి/ తాడ్వాయి ఆగస్టు 21మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతర రూపు రేఖలు మార్చి ఈ సారి గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహిస్తామని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. మేడారం జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా మిగతా 2లో..

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

సమైక్యతకు ప్రతిరూపం దర్గా కాజీపేట ఉర్సు ఉత్సవాలు



2 లో

## వయోవృద్ధులను ఆదరించడం మన కర్తవ్యం

ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ




5 లో

## నాంది పూజతో నడయాడిన శ్వేతార్కాలయం

ప్రారంభమైన 16 రోజుల నవరాత్రి ఉత్సవాలు



2 లో

## ఆయిల్ పామ్ సాగు రైతుల్లో ఆనందం



2 లో

## పల్లెల్లో పనుల జాతర

మొదటి పేజీ తరువాయి..

మహిళా శక్తి, ఉపాధి భరోసా కింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులైన పశువుల కోట్టం, కోళ్లు, గొర్రెల షెడ్లు, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోల్లా పిట్ నిర్మాణం, జల నిధి పథకం కింద వాన నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంచే ఫారం పాండ్స్ ఊట కుంటలు తదితర పనులు ప్రారంభించను న్నారని అధికారులు తెలిపారు. రైతులు , లబ్దిదారులను గుర్తించి గ్రామ సభల్లో మంజూరు ఉత్తర్వులు అందించనున్నట్లు చెప్పారు. ఉపాధి హామి పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలతో పాటు దివ్యాంగులు, పారిశుధ్య కార్మికులు, హరిత సంరక్షకులను సన్మానిస్తామని అధికారులు వెల్లడించారు. గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారద ర్శకంగా , ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలు ను ప్రజలకు తెలియ చేసి , వారి అభిప్రా యాలను సేకరించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి మండల ంలో అధికారులు సమన్వయంతో పని చేసి పనుల జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్లు ఆదేశించారు.

## జాతర రూపు రేఖలు మార్చుతాం

మొదటి పేజీ తరువాయి..

150 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇప్పటివరకు జాతర తాత్కాలిక పనులు జరిగాయి. ఇక నుంచి శాశ్వత ప్రాతిపదికన పనులు చేయనున్నట్లు మంత్రి వివరించారు.జంపన్న వాగు, రోడ్ల వెడల్పుతో పాటు స్మృతి వనాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు.పంచాయతీ రాజ్ శాఖ లో రేపటి నుంచి పనుల జాతర మొదలు అవుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్లు, గొర్ల, మేకల షెడ్లు , తదితర పనులు రేపటి నుంచి మొదలవుతాయని మంత్రి తెలిపారు.ఈ పనుల కోసం ప్రభుత్వం 200 కోట్లను నిధులను విడుదల చేసిందని మంత్రి తెలిపారు. మేడారం జాతరలో 12 వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.13 వ శతాబ్ది చరిత్రను తర్వాతి తరాలకు అందించాలని జాతరను ప్రతిష్టాకంగా జరుపుతామని సీతక్క తెలిపారు.

## నాంది పూజతో నడయాడిన శ్వేతార్కాలయం

## ప్రారంభమైన16 రోజుల నవరాత్రి ఉత్సవాలు

కాజీపేట ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ క్షేత్రంలో 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. తొలుత శ్రీ స్వామివారికి ఉదయం 05 గంటలు 30 నిమిషాలకు సుప్రభాత సేవ అనంతరం శ్వేతార్క గణపతి స్వామి వారి సహస్రనామ స్తోత్రం పారాయణము, స్వామివారికి అభిషేకము, అర్చన, హారతి, తీర్థ ప్రసాద వితరణ. భక్తుల గోత్ర నామలచే విశేష పూజలు. మండపస్థిత ఆవాహిథ దేవత నవగ్రహ పూజ, హోమము, 16 రోజుల పాటు ఉత్సవ పూజ పంచాంగ దీక్షతో గణేశ యాగము, మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక శివాభిషేకం, సహస్రనామా ర్చన, సహస్ర మోదకాలతో సహస్రనామార్చన, సాయంత్రం ఏడు గంటలకు శ్రీమతి నాంపల్లి నాగా శ్రీ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఏడు గంటల 30 నిమిషాలకు రాజ దర్బారు సేవ నిర్వహించడం జరిగింది. భక్తులందరికీ మధ్యాహ్నము మరియు రాత్రి వేళల్లో మహా అన్నదాన సదుపాయం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి మరియు అయినవోలు సాయి కృష్ణ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో వేద పండితులు గజవాడ అనంతశర్మ, అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపా ఠి, మనోజ్ త్రిపాఠి, హరికృష్ణ మరియు దేవాలయ కార్యకర్తలు ఉమా దేవి, ఉమారాణి, భాగ్యలక్ష్మి, రాధా, సుజాత, సులోచన, సునీత, అనురాధ, వెంకటసాయి, గంటా సీనమ్మ, విజయ, కోటి, కవిత, సాయి తేజ స్వరూప్ చంద్, ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీని వాస్ ఆధ్వర్యంలో ఈరోజు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

కాజీపేట ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని దర్గా కాజీపేటలో గల హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాభాని ఉర్స్-ఈ-షరీఫ్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు సమైక్యతకు ప్రతిరూపంగా తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా, దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుని వెళుతుంటారు. ఈ షరీఫ్ ఉత్సవాలు ఖుస్రు పాషా సహాబ్ సజ్జదా నషీన్ ఆధ్వర్యంలో ఖుల్ఫా, మురుద్దీన్, మోతాఖద్దీన్ అనుచరులతో కలిసి సందల్ షరీఫ్ ఊరేగింపుగా మొదలై సయ్యద్ షా గులాం అఫ్జల్ బీయాబాని బడాఘర్ చేరుకోవడంతో మొదటి రోజు ఘట్టం పూర్తయింది. అనంతరం మహఫిల్-ఏ-సమ ఖవ్వాలి మొదలై తెల్లవారులు సాగుతుంది అని నిర్వాహకులు అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి..

రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ఎఫ్సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయం తోబల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్ , 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గా లో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.బిరన్నకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంత్రి, మేయర్, కలెక్టర్, కమిషనర్ మధ్యాహ్నం భోజనం వడ్డించారు.కరిమాబాద్ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి అందచేశారు.అనంతరం కరీమాబాద్ ఆదర్శ పరపతి సంఘ భవనంలో, రంగషాయిపేట కమ్యూనిటీ హాల్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సమస్యల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వివరించారు. సంక్షేమ వసతి గృహాల్లో 40 శాతం మెస్ చార్జీలతోపాటు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచామని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా





ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర వారి ద్వారా జిల్లాలోని 123 ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు, అందులో భాగంగా కరీమాబాద్ లోని బీరన్నకుంటతో పాటు 55 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడం జరిగిందన్నారు. దశలవారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తామని తెలిపారు. వరంగల్ మహా నగరాన్ని హైదరాబాద్ మాదిరిగా సమగ్ర అభివృద్ధి చేయుటకు గాను మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఏర్పాటుకు ముందుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ నగరాన్ని ముంపు నుండి నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని మంత్రి కోరారు.గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించారని నేడు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదవారి ఇంటి కలలు సహకారం అవుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించగా అర్హులైన అత్యంత పేదవారికి మంజూరు చేయగల వారు ఇల్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా 3500 ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదవారికి మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న తాను ప్రణాళిక బద్ధంగా జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి వేచి చూస్తున్న రేషన్ కార్డులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా సాకారం అయిందన్నారు. ప్రతి రేషన్ కార్డుకు సన్న బియ్యం ఇచ్చే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అర్హత కల లబ్ధిదారులకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి, 26766 కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూర్పు నియోజకవర్గంలో 2690 కొత్త రేషన్ కార్డులను, రేషన్ కార్డులలో 7592 కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం జరిగిందని, మీసేవ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పరిశీలన పూర్తయిందని అర్హత గల వారికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు రైతుల్లో ఆనందం

### టన్ను పామాయిల్ ధర 18052

### ఆయిల్ ఫామ్ పంటను కొనుగోలు చేసిన కేన్ బయో కంపెనీ

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 21 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా పామాయిల్ రైతుల కలలు నెరవేరుతున్నాయి. దశాబ్దాల కాలంగా వరి పంటనే నమ్ముకుని 90 శాతం జిల్లా ప్రజలు జీవనం కొనసాగిస్తుండగా ములుగు జిల్లా రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రత్యామ్నాయ పంట లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పామాయిల్ సాగును ప్రోత్సహించింది. ఈ క్రమంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సైతం శంకుస్థాపన జరిగింది. గత మూడున్నర సంవత్సరాల క్రితం పామాయిల్ పంట సాగుకు జీవం పడగా కంపెనీ ప్రతినిధులు, యాజమాన్యం రైతులకు చేదోడువాదోడుగా ఉంటూ సహకరిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ములుగు మండలంలోని భూపాల్ నగర్ గ్రామ రైతులు లింగారెడ్డి, అనంతరెడ్డి, రాజేందర్ రెడ్డి, కొండపలుకుల విజయ, ప్రభాకర్ రెడ్డిలు సాగు చేస్తున్న పామాయిల్ పంటను కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారు. టన్ను ధర 18052 అత్యధిక ధర పలకడంతో ఎన్ని రోజుల రైతుల శ్రమను మర్చిపోయి, రైతుల కళ్ళల్లో ఆనందం వెలివేరిసింది. 30 సంవత్సరాలపాటు ఈ పంట పండే అవకాశం ఉండడంతో ఎక్కువ మంది రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఏది ఏమైనా గతంలో ఆంధ్రకే పరిమితమైన ఆయిల్ ఫామ్ పంటలు నేడు తెలంగాణలో విస్తారంగా పండించడంలో కంపెనీ ప్రతినిధుల ప్రోత్సాహం,



ప్రభుత్వ సహకారం, రైతుల శ్రమ ఎంతో ఉంది.

# సామాజిక దృక్పథం ఉన్న ఫోటోలు సమాజాన్ని మేల్కొలుపుతాయి



## శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

హనుమకొండ , ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: సామాజిక ధృక్పదం ఉన్న ఫోటోలు సమాజాన్ని మేలుకొలుపుతాయని శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. జర్నలిస్టులు తనకు, తాను జర్నలిస్టులకు ఒకరికి ఒకరం అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహాకారం ఉంటుందని చెప్పిన డాక్టర్ బండా ప్రకాశ్ తనకు ప్రభుత్వం నుండి సీడీఎఫ్ నిధులు విడుదలయ్యాక మొట్టమొదటి నిధుల కేటాయింపు ప్రెస్ క్లబ్ కే కేటాయిస్తానని జర్నలిస్టుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలకు బహుమతి ప్రధానం కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన శాసనమండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఉత్తమ వార్త చిత్రం విభాగంలో జీవనవైవిధ్యం కాప్షన్ ఫోటోకు సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫోటో గ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్ కు ప్రధమ బహుమతి కింద రూ. 10,000 చెక్కు, మెమోంటో, ప్రశంసాపత్రం అందించి శాలువాతో సత్కరించారు. ఆపత్కాలం కాప్షన్ ఫోటోకు గాను ఎతెమాద్ దినపత్రిక





ఫోటోగ్రాఫర్, షర్ఫొద్దిన్ మాషూక్ కు ద్వితీయ బహుమతి కింద రూ. 5,000 చెక్కు, మెమోంటో, ప్రశంసాపత్రం అందించి శాలువాతో సత్కరించారు. ఆసరా సంబురం ఫోటోకాప్షన్ ఫోటోకు గాను నమస్తే తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ , మేరుగు ప్రతాప్ లు తృతీయ బహుమతి కింద రూ. 3,000 చెక్కు మెమోంటో, ప్రశంసాపత్రం అందించి దశ్శాలువాతో సత్కరించారు. కన్సోలేషన్ బహుమతులు పొందిన గోవర్ధనం వేణుగోపాల్, సాక్షి, సంపెట సుధాకర్-ఆంధ్రజ్యోతి,పాలకుర్తి మధు-ఆంధ్రజ్యోతి,వీరగోని హరీష్-ఆంధ్రజ్యోతి, ఆవుల సంపత్-ఈనాడు, లకు 2,000 చొప్పున చెక్కు , మొమోంటో, ప్రశంసాపత్రం అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. పార్టిసిపేట్ అయిన ప్రతీ ఫోటోజర్నలిస్టుకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్, జ్ఞాపిక అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఈనెలాఖరు వరకు గౌరవ సభ్యులకు ప్రైవేటులో స్థలం అందించే ప్రకటన చేస్తామని చెప్పారు. 35 ఏళ్ల క్లబ్ చరిత్రలో మొట్టమొదటి సారిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన చరిత్ర తమ కమిటీకే దక్కుతుందని అన్నారు. దేశంలో క్లబ్ సభ్యులకు ఉచితంగా ఇన్సూరెన్స్ లు చేయించిన ఘనతా తమదేనని, ఇప్పుడు ఫోటో గ్రాఫర్ మిత్రులకు ఫోటో కాంపిటీషన్ నిర్వహించిన చరిత్ర తమదేనని చెప్పుకొచ్చారు.క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ క్లబ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత తమ కమిటీకే దక్కుతుందని అన్నారు. క్లబ్ నిర్వహణ విషయంలో అత్యంత పారదర్శకంగా ఉంటున్న తమకు అభివృద్ధి విషయంలో ఒక విజన్ ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఫోటో, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సంపెట సుధాకర్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, క్లబ్ ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ,జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, పొడికొట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, ఎండీ నయీంపాషా, కందుకూరి సంజీవ్, బలవారి విజయ్ రాజ్, నాయకులు ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, నల్లాల బుచ్చిరెడ్డి, బండారి ప్రమోద్, పెద్ద సంఖ్యలో ఫోటో, వీడియో జర్నలిస్టులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుల మొరం దందా

## కాంట్రాక్టు పనులకు మొరం

## మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి

నడికుడ ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల మొరం దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి విమర్శించారు. వారు మాట్లాడుతూ రాయపర్తి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి కేంద్రంలో సదరు కాంట్రాక్టర్ విచ్చలవిడిగా చెరువు నుండి మొరం తరలించి తన కాంట్రాక్ట్ వినియోగించుకుంటున్నాడని దీనిపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కను సన్న లోనే ఈ పనులను జరుగుతున్నాయని తెలుపుతున్నారని ఆవేదన వ్యక్తం






చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరా అధికారులను మచ్చిక చేసుకుని కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి పనుల పేరుతో జెసిబి ట్రాక్టర్ల ద్వారా మొరం తవ్వకాలు చేపడుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణ వస్తున్నాయి.అదేవిధంగా ఎస్సారెస్పీ అధికారులకు సమాచారం అందించిన స్పందించడం లేదని ఇంత మొరం దందా జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం వెనుక కాంగ్రెస్ నాయకుల హస్తము ఉందని అన్నారు. గ్రామంలో అడ్డు అదుపు లేకుండా కాంగ్రెస్ నాయకులు చెరువులను గుల్ల చేస్తున్నారని వారికి ఇష్టం ఉన్నట్లు వ్యవహరిస్తూ మొరం తవ్వడాన్ని గ్రామస్తులు సైతం అడ్డు చెప్పేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల ఎమ్మెల్యే స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమ మొరం తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ధరలకు విక్రయాలు. జరుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు



మహదేవపూర్/మహ ముత్తారం ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: మహ ముత్తారం మండలంలో జరిగిన హత్య కేసులో ఇద్దరిపై జీవిత ఖైదు విధిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు తీర్పును ఇచ్చింది. వివరాల్లోకి వెళ్తే మహా ముత్తారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన మారుపాక దేవేందర్ అతని భార్య మారుపాక స్వప్న, ఆమె ప్రియుడు లింగమల్ల కళ్యాణ్ ఇద్దరు కలిసి మద్యం బాటిల్లో విషం కలిపి దేవేందర్ ను చంపినట్లు 2020 సంవత్సరంలో మృతుని తాలుకు సంబంధించిన బంధువులు మాహ ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు పూర్వ వివరాలను సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరికి రిమాండ్ కు పంపారు. ముద్దాయిలైన స్వప్న, కళ్యాణ్ నేరం రుజువు కావడంతో గురువారం డిస్టిక్ సెషన్ సెషన్ జడ్జి సిహెచ్ రమేష్ బాబు స్వప్న, కళ్యాణ్ కు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చారు. ముద్దాయిలను హైదరాబాదులోని చర్లపల్లి జైలుకు తరలించారు.ఈ కేసును చేదించడంలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అభినందించారు.



# రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కేసముద్రం,ఆగస్టు 21:మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం కేసముద్రం మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ముందుగా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ స్టాక్ నిల్వలను రైతు వారిగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు.యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని,జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎక్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్ లను తెరవాలని, రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని ప్రయత్నించిన,అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఎరువుల





దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు.

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్,తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచి కరమైన పరిశుభ్రమమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు సులభమైన,అర్థ వంతమైన పద్దతిలో పాఠములు బోధించాలని అన్నారు. ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, తహసీల్దార్ వివేక్ , కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సీ హెచ్ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, మహబూబాబాద్ జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి తదితరులు పాల్గొన్నారు.



## వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కొరకు స్థల పరిశీలన

### కొత్త మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలో నూతనంగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ గురించి అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం బండారుపల్లిలోని జిల్లా పశు వైద్యశాఖ కార్యాలయ ఆవరణమును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఒకే మార్కెట్ ఉన్నందున, జిల్లా పశు వైద్య శాఖ కార్యాలయ ఆవరణంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి కొమురయ్య, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో

## పెన్షన్, జీపీఎఫ్ అదాలత్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ శుక్రవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు పెన్షన్, జీపీఎఫ్ అదాలత్, పెన్షన్, జీపీ ఎఫ్ కేసులు, ఖాతాలకు సంబందించిన సమస్యలను చర్చించడానికి, పరిష్కరించడానికి వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

# పనుల జాతరలో ప్రజలను భాగస్వామ్యాలను చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 21 మేజర్ న్యూస్: పనుల జాతరలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని చేపట్టిన పనుల జాతర - 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరిం చడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 3.93 కోట్ల వ్యయంతో 1075 పను లు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి





అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభిం చడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల కృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలం లో
# కలెక్టర్ విస్తృత పర్యటన



స్మృతి వనం, ఫర్టిలైజర్ షాప్ ల తనిఖీ లు

ఆహ్లాదకరంగా స్మృతి వనం

మౌలిక వసతుల కల్పన కి వెంటనే చర్యలు

సజావుగా యూరియా అమ్మకాలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పాలకుర్తి ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య): స్మృతి వనం లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ పాలకుర్తి మండలం లో పర్యటించి పలు సందర్శనలు చేశారు. ముందుగా శ్రీ సోమేశ్వర ఆలయానికి సమీపంలో ఉన్న స్మృతి వనమును కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..స్మృతి వనం పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని... ఆలయం కి వచ్చే భక్తులు సందర్శించి కాసేపు గడిపే విధంగా తీర్చిదిద్దాలన్నారు.విద్యుత్, సీసీ కెమెరా లు ,పిల్లల ఆట వస్తువులు, వనిత టీ స్టాల్ ఏర్పాటు,వాచ్ మెన్, తాగు నీటి వసతి తదితర మౌలిక వసతుల ఏర్పాటు కు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే మండల సమాఖ్య సమావేశాల నిర్వహణ



కోసం కేటాయించిన ఫంక్షన్ హాల్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి ని కలెక్టర్ పరిశీలించి...మండలం లోని ప్రజల అవసరాల నిమిత్తం..వారు ఏదైనా ఫంక్షన్ లను నిర్వహించు కునేలా... ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతులు ఉండాలన్నారు.అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి... ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని చూశారు.ఎన్ని ఎకరాలు ఉన్న రైతు.. ఎన్ని బస్తాల యూరియా తీసుకున్నారు, వారి వివరాలను నమోదు చేసారా లేదా అని రిజిస్టర్ లను చెక్ చేసారు.అలాగే గోదాం లో ఉన్న స్టాక్ ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిపడా యూరియా ఉన్నప్పటికీ... కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు.రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేపించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప,జిల్లా వ్యవసాయ అధికారి అంభిక సోని, ఏ పి డి నూరోద్దీన్, ఎంపీడీఓ రవీందర్, నాయబ్ తహసీల్దార్ సదానందం, ఏ పి యం చంద్రశేఖర్,ఆర్ ఐ రాకేష్,ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వినాయక చతుర్థి కి మట్టి విగ్రహాలను పూజించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 21 మేజర్ న్యూస్: వినాయక చతుర్థి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వల్ల జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో





ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను ఆదరించడం మన కర్తవ్యం

## ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ



వరంగల్ లీగల్ ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య) వయోవృద్ధులను ఆదరించడం మన కర్తవ్యమని వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ అన్నారు.ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సంస్థ సమావేశ మందిరంలో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నడుస్తున్న సమాజానికివయోవృద్ధులే మార్గదర్శకులని అన్నారు. తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థం అన్నారు. వయోవృద్ధుల సమస్యల పట్ల చట్టపరమైన పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థమని, సీనియర్ సిటీజన్స్ సమాజంలో గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు ఆచరణరూపం దాల్చడానికి జిల్లా న్యాయ సేవా సంస్థ కృషిచేస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులు ఉంటారని, వారిని ఏ విధంగా కూడా ఇబ్బందుల పడనీయకుండా కుటుంబ సభ్యులు చూసుకోవాలన్నారు. అనంతరం వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం మన ధర్మమని, వారికి బ్రతుకు భరోసా కల్పించడం మన ధ్యేయమని, వారి పట్ల ప్రేమ చూపడం మానవత్వం అన్నారు.న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు ఒకటే కాదని,వారు జీవన అనుభవాల ఖజానా అని, జ్ఞాన సంపద అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



రఘునాథ పల్లి, ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ రఘునాథపల్లి తహసీల్దార్ అనే కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతిలో దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. భూభారతిలో లో నమోదైన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని వేగంగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ ఫణి కిషోర్, గిర్దావర్ శరత్ చంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బీమా చెక్ అందజేత



చిట్యాల, ఆగస్టు 21 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతురాలి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి బీమా చెక్కును గురువారం అందజేశారు. రాజమణి గతంలో ముప్పై ఐదు వేల వార్షిక ప్రీమియంతో ఆరు సంవత్సరాల క్రితం పాలసీ చేశారు. ఆ పాలసీకి సంబంధించిన బీమా క్లెయిమ్ పది లక్షల ఇరవై వేల రూపాయలు పెన్షన్ తో కలిపి నామినీ అయిన ఆమె భర్త చింతకింది రవికి బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ డిఎం వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా పాలసీలు చేసుకోవాలని చెప్పారు. పరకాల బ్రాంచ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ ఆదాయానికి తగినంత బీమా ప్రతి కుటుంబానికి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ అల్లం రాజు, జంగిలి అనూష, రాజేందర్, తిరుపతి పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుడికి సన్మానం



కాటారం, ఆగస్టు 21, మేజర్ సూర్య న్యూస్: యువజన కాంగ్రెస్ నేతకాని విద్యార్థి విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా బీరెల్లి రజిని కుమార్ నియమితులై కాటారంకు వచ్చిన సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజిని కుమార్ నేతికాని విద్యార్థుల ఎదుగుదల కోసం కృషి చేయాలని అన్నారు. రజిని కుమార్ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పరంగా మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్, రాజశేఖర్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎదుగుదలను అడ్డుకోలేరు



చిట్యాల, ఆగస్టు 21 మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా బిజెపికి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీ పేరుతో వితండ వాదం చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగరి రాజేందర్ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా దొంగారి రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సాధ్యంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తట్టుకోలే కపోతున్న కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బట్టు రవి, మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్ , ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల రాజయ్య, రమేష్ పంచిక మహేష్, కత్తుల ఐలయ్య, పెరుమాండ్ల రాజు, కేంసారపు ప్రభాకర్, చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపూర్ లో ఘనంగా తీజ్ వేడుకలు

హన్మకొండ ఆగస్ట్ 21 మేజర్ న్యూస్ (సూర్య)గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలకు ప్రతీక తీజ్.సాంకేతిక యుగంలోనూ గిరిజనులు తమ కట్టుబాట్లు,జీవన విధానాన్ని తప్పకుండా పాటిస్తున్నారు. హన్మకొండ మండలంలోని గోపాలపూర్ లో శ్రావణం నెల ఆగస్టు12న ప్రారంభమైన తీజ్ ఉత్సవాలు ఆగస్ట్ 21 వరకు కొనసాగాయి.చివరి రోజు





కావడంతో గోధుమ గడ్డితో మొలకెత్తిన బుట్టలను సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు.ఈసందర్భంగా నాయకులు తీజ్ విశిష్టత గురించి మాట్లాడుతూ ప్రత్యేక బుట్టల్లో గోదుమలను వేసి నిత్యం ఉదయం,సాయంత్రం నీళ్ల పోస్తారన్నారు.ఆ బుట్టలను బతుకమ్మలుగా భావించి నిత్యం ఆటపాటలతో పూజలు చేస్తారు. తొమ్మిదో రోజు మహిళలు మొలకెత్తిన ఆ బుట్టలను నెత్తిన పెట్టుకొని సంప్రాదాయ బద్దంగా నృత్యాలు చేస్తూ ఆటపాటలతో చెరువులు,కుంటలకు వెళ్లి బుట్టలను నిమజ్జనం చేయడంతో తీజ్ వేడుకలు ముగుస్తాయన్నారు.కార్యక్రమంలో జాటోతు లకుపతి నాయక్, వాణిబాయి ,లలితా బాయ్,రాజు నాయక్,రాధికా బాయి,బానోతు కలురామ్ నాయక్, విజయ బాయి తదితరులు పాల్గొన్నారు.

### చిన్న గూడూరు మండల వాసికి

# ఇస్రో చైర్మెన్ చే డాక్టరేట్ పురస్కారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 21,మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ లో ని గీసుగొండ ప్రభుత్వ మోడల్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న చిన్న గూడూరు మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన దుండి అశోక్ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 84 వ స్నాతకోత్సవ సభ కు ముఖ్య అథిధులుగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర గవర్నరు , చాన్సలర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మరియు (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైసేషన్ )ఇస్రో చైర్మెన్ డాక్టర్ నారాయణ్ ఆంగ్ల విభాగంలో, దళిత మహిళా సాహిత్యం లో డాక్టరేట్ ను ప్రదానం చేశారు. నరేటివ్స్ అఫ్ రెసిస్టెన్స్,ఎ స్టడీ అఫ్ ఐడియాలజీ అండ్ సోషల్ క్రిటిసిజం ఇన్ ధ సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ అఫ్ గోగు శ్యామల అండ్ జూపాక సుభద్ర' అనే పరిశోధన గ్రంధానికి డాక్టరేట్ వరించింది అశోక్ ఈ పరిశోధన ప్రొఫెసర్ బి.అశోక్ పర్యవేక్షణ లో పూర్తి చేశారు . ఇంతకు మునుపే 2013 లో దేశం లోని ప్రతిష్టాత్మకమైన ఇఫ్లూ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ ట్రాన్సలేషన్ స్టడీస్ లో అశోక్ రాసిన సిద్ధాంత గ్రంధానికి మాస్టర్ అఫ్ ఫిలాసఫీ ని అవార్డు చేసింది. దానితో పాటు ఆన్ టచబిలిటీ ఇన్ మైథలాజికల్ పర్స్పెక్టివ్స్ , హెటెరోగ్లాసియ ఇన్ ట్రాన్సలేషన్ మరియు ఇతర పరిశోధన పత్రాలను అంతజాతీయ స్థాయిలో ప్రచురించారు, తన కాలేజ్ జ్ఞాపకాల స్మృతుల ఆధారంగా 'నా కళాశాల ', మరియూ మై కాలేజ్ కోర్టుయ్యార్డ్ అను ఇతర స్వీయ రచనలు చేశారు. అంతే కాకుండా మారుతున్న కాలంలో కాలేజీ విద్యార్థుల కౌమార దశ మనస్తత్వాలకు



అనుకూలంగా విద్యా బోధన చేస్తూ ఫ్రెండ్లీ లెక్చరేర్ గ పేరు తెచ్చుకున్నారు. భారత దేశం లో ని ప్రతిష్టాత్మక సంస్థ ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా అత్యున్నత డిగ్రీ డాక్టరేట్ పురస్కారం అందుకోవటం చాల సంతోషంగా ఉందని డాక్టర్ అశోక్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ మరియు ఇస్రో చైర్మెన్ యూస్మానియా విశ్వ విద్యాలయ గొప్పతనాన్ని కొనియాడారు.

# కరెంటు లేకుంటే పెట్రోల్, డీజిల్ బంద్

### వాహనదారుల ఇబ్బందులు

### పని చేయని ఇన్వెటర్

### పట్టించుకోని సంబంధిత అధికారులు

తాడ్వాయి ఆగస్టు21మేజర్ సూర్య : మండల కేంద్రంలోని మేడారం వైపు వెళ్లే జాతీయ రహదారి పక్కన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ జిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.పెట్రోల్ బంకులో అసౌకర్యాలు తీష్ట వేశాయి. మండల కేంద్రానికి ప్రతినిత్యం మేడారం వెళ్లే వాహనదారులు వస్తూ ఉంటారు.వాహనదారులు పెట్రోల్ పోసుకోవాలంటే కరెంటు ఉంటేనే బంకు పనిచేస్తుందని కరెంటు లేకుంటే పెట్రోల్ రావడంలేదని వాహనదారులు వాపోతున్నారు.బంకులో ఇన్వెటర్ ఏర్పాటు చేసుకోవాలి కానీ ఇప్పటివరకు ఇన్వర్టర్ పనిచేయడం లేదు.త్రాగునీరు, కనీస సౌకర్యాలు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పెట్రోల్ బంకు పై



తగిన చర్యలు తీసుకొని అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

# బాల బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత

### మానవ అక్రమ రవాణా పైన అవగాహన అవసరం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ సూర్య: బాలల రక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారి భవిష్యత్తును సురక్షితంగా, సంతోషంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు . గురువారం బాల బాలికల రక్షణ, మానవ అక్రమ రవాణా అనే అంశాల పైన ప్రజ్వల ఎన్జీవో ఏకాశీల బి ఆర్ కాలేజ్ లో జిల్లా రిసోర్స్ పర్సన్ కి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి రక్షణ ప్రథమ కర్తవ్యం గా అందరూ పరిగణించాలన్నారు.చిన్నారుల ప్రాథమిక అవసరాలు తీరుస్తూనే శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులకు గురికాకుండా చూసుకోవడం కూడా అత్యంత ప్రాధన్యమన్నారు.పిల్లలకు విద్య, వైద్యం, ఆహారం ఆశ్రయం పొందే హక్కు ఉందనివారు హింస, దోపిడీ, అక్రమ రవాణా కు గురి కాకుండా చూసుకోవలిసిన బాధ్యత ఉందన్నారు. బాలల రక్షణకు అధికారుల కృషి తో పాటు సమాజం నుండి కూడా సహకారం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.వివిధ కార్యక్రమాల ద్వారా బాల బాలికల సంరక్షణ కోసం ఉన్న చట్టాలు, విధానాలను, రక్షణ సేవలను, హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారబాలల రక్షణ, విద్యార్థి దశలో క్లిష్టమైనదని, బాల బాలికలు 12 సంవత్సరాల పాటు పాఠశాలల్లో గడుపుతారని అందుకని పాఠశాల యాజమాన్యం, పిల్లల తల్లిదండ్రులు వారి సంరక్షణ కోసం ప్రధాన భూమికను నిర్వహించాలని తెలిపారు. బాలబాలికలు





సామాజిక భద్రత ప్రయోజనాలను అనుభవించాలని, ఆరోగ్యంగా పెరగడానికి, అభివృద్ధి చెందడానికి మన వంతుగా బాధ్యత వహించాలన్నారు.అన్ని రకాల నిర్లక్ష్యం, క్రూరత్వం, దోపిడీల నుంచి బాలలకు రక్షణ కల్పించాలని, ఏ రకమైన అక్రమ రవాణాకు వారు గురి.కాకుండ చూసుకోవలసిన అవసరం ఉందన్నారు.అవగాహన సదస్సు లో అభ్యసించిన అంశాలను కాంప్లెక్స్ సమావేశాలు, తల్లిదండ్రులతో జరిగే సమావేశాలలో చర్చించి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారుమానవ అక్రమ రవణ ఏ విధంగా జరుగుతుంది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అసాంఘిక కార్యకలాపాలను పాల్పడే వారి బారిన పడకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలి, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ఏం చేయాలో తదితర మానవ అక్రమ రవాణా నిరోధ అంశాల పైన ప్రతీ పాఠశాల, కళాశాలలో అలాగే వివిధ సామజిక కార్యక్రమాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమం లో కోర్స్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జి సి డి ఓ గౌసియా బేగం, సెంటర్ ఇంచార్జ్ మల్లిఖార్జున్, ప్రజ్వల ఎన్జీవో ప్రతినిదులు అంబర్ సింగ్, కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

---

## ఆర్థికంగా దిగుబడినిచ్చే పంటలపై

# రైతులు దృష్టి సారించాలి

### ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న

### ఆదర్శ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన అధికారులు

నెల్లికుదురు ఆగస్టు21 మేజర్ న్యూస్(సూర్య) : వ్యవసాయంలో ఆర్థికంగాది గుబడి నిచ్చేపంటలపై రైతులు దృష్టి సారించాలని ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు.గురువారం మండలంలోని ఆలేరు గ్రామంలోని ఆదర్శ రైతుగా వ్యవ సాయక్షేత్రంలో నూతన పంటలకు ప్రాధా న్యతనిస్తున్న రూపిరెడ్డి గోపాల్ రెడ్డి వ్యవ సాయక్షేత్రాన్ని ప్రత్యేకఅధికారి మరి యన్న అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాల్ రెడ్డి సాంప్రదాయ పంటలకు భిన్నంగా తనకున్న మొత్తం ఆరు ఎకరాలలో పామాయిల్ పంటనుసాగుచేసి రికార్డుస్థాయిలో మూడున్నర సంవత్స రాల్లోనే ఎకరానికిపదిటన్నులదిగుబడితోమొత్తం60టన్నులదిగుబడిని సాధించి జిల్లాలోని ఆదర్శంగా నిలిచారని అన్నారు. పామాయిల్ సాగుతో స్థిరమైన ఆదాయం పొందుతూ, ప్రభు త్వ ఉద్యోగి జీతం వలె ప్రతినెల పొందుతున్నారని దానితో పాటుగా అంతర్గత పంటలను పండ్లతోటలు, కూరగాయలతోటలు,మల్బరీపలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని సూచించారు. ప్రతి రైతు వ్యవసాయం చేస్తూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చందానరేష్, మండల వ్యవసాయాధికారి



యాస్మిన్, క్షేత్రస్థాయి అధికారులు నర్మద,రాజ్ కుమార్,విజయ్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన

## మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి పరశరాములు-రజిత దంపతుల కూతుర్లు శ్రీతిక, శ్రీవల్లి నూతన వస్త్రలంకరణ వేడుక పాలకుర్తి మండల కేంద్రంలోని మంగళ్య గార్డెన్ లో జరగగా చిన్నారులను మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, బమ్మెర మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి సుధాకర్,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 21, మేజర్ న్యూస్ (సూర్య): గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా, గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు , ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణం లో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు. మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా,





చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్,తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, మహబూబాబాద్ డీఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ సూర్య: పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సుధాకర్ , సంపత్ కుమార్, రవీందర్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, జె. శ్రీనివాస్ , శ్రీనివాస్ రావు, రమేశ్, ప్రభాకర్, కిషన్ రావు, రవీందర్, ప్రభాకర్ , కీర్తి నాగరాజు, నరేందర్ , వెంకటస్వామి లు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై పట్టీలను అలంకరించి అభినందనలు తెలిపారు. అనంతరం సీపీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సూచించారు.

# గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
### మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో వసతి, సదుపాయాలను తనిఖీ చేసిన కలెక్టర్

కాజీపేట, ఆగస్టు 21 ,మేజర్ న్యూస్ సూర్య: గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.



కిచెన్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర



నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థులలో చాలామంది ఇంజినిరింగ్, వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలని తెలిపారు. అదేవిదంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయండి

మహా నగర ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్, హన్మకొండ జిల్లాల సమీక్షలో

అధికారులకు మంత్రి కొండా సురేఖ దిశానిర్దేశం

సమీక్షలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహేత్ బాజ్ పాయ్,ఉన్నత అధికారులు








హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ఇటీవల కురిసిన భారీ వర్షాల పర్యవసానాలపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి లతో కలిసి వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఎంత శాతం వర్షపాతం నమోదయ్యింది, ఆస్తి, ప్రాణ నష్టం వివరాలు, దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఆయా శాఖలు తీసుకున్న చర్యలు, వరంగల్ మామూనూరు ఎయిర్ పోర్ట్, ఇప్పటి వరకూ పూర్తయిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, కుడా ఇన్నర్ రింగ్ రోడ్డు, వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, పనుల పురోగతి, ఆర్వోబీ, ఆర్యుబీ, కొత్త రేషన్ కార్డులు, గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే, చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, పరిహారం చెల్లింపులు, పనుల పురోగతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎంజీఎం ఆసుపత్రి, నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మార్కెటింగ్, దేవాదాయ శాఖ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖలతో కూలంకషంగా సమీక్ష నిర్వహించి సమర్ధ నిర్వహణకు దిశానిర్దేశం చేశారు. సంబంధిత శాఖల అధికారులు వాటి వివరాలను మంత్రి కొండా సురేఖకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వరద ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పని చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డీపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని ఇటీవల ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసినట్టు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి ప్రగతి జరుగుతుందన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్తో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రూ. 4,170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి ఆలయ మాడ వీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం, విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. రోప్వే, గ్లాస్బ్రిడ్జితో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు.చారిత్రాత్మకమైన కాకతీయుల కాలంనాటి నిరాదారణకు గురి అయిన దేవాలయాలను పూర్వ వైభవం కల్పించడానికి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని పురావస్తు శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ తో తాను పర్యటించి పరిశీలించామని ఆయా ఆలయాలకు కావాల్సిన అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి తెలిపారు.ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించి వేగవంతంగా భూసేకరణ జరుగుతున్నదని , గత బుధవారం 34 కోట్ల రూపాయలు రైతులకు పరిహారం అందించామని కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వరంగల్ బస్ స్టేషన్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, డబుల్ బెడ్రూం లు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. ఐనవోలు మండలంలో ఐదు మూగజీవాలు మృత్యువాత పడ్డాయన్నారు. కంఠాత్మకూరు వాగు ఉధృతి కారణంగా రాకపోకలు ఆగిపోయాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా రోడ్లకు పెద్దగా నష్టం వాటిల్లలేదన్నారు.సమావేశంలో సాగునీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు, ఎస్ఈ రాంప్రసాద్, కుడా పీవో అజిత్ రెడ్డి, టీజీఐఐసీ,మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, తదితర శాఖల ఉన్నతాధికారులతో పాటు హనుమకొండ వరంగల్ జిల్లాలకు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 21 మేజర్ న్యూస్: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను, జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం గ్యానేశ్వర్, రాష్ట్ర సహాధ్యక్షులు దాస్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కోశాధికారి ధనరాజ్ ల అధ్వర్యంలో ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించారు ఎన్నికల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య, సహా అధ్యక్షులుగా అల్లెన్ విజయ్, ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి విజయ్ కుమార్, కోశాదికారిగా సి. హెచ్. పవన్ సాయి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు దాస్య నాయక్ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా గురువారం జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గం ప్రాసీడింగ్ కాపీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు అందజేశారు.



# శ్వేతార్కలో అంగరంగ వైభవంగా
# గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



వరంగల్ లీగల్: ఆగస్టు 21: మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ క్షేత్రంలో 2025 గణపతి నవరాత్రి ఉత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, అనంతరం శ్వేతార్క గణపతి స్వామి వారి సహస్రనామ స్తోత్ర పారాయణము, అనంతరం స్వామివారికి అభిషేకము, అర్చన హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తుల గోత్ర నామాలతో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం మండపస్థిత ఆవాహిథ దేవత నవగ్రహ పూజ, హోమము, 16 రోజుల పాటు ఉత్సవ పూజ పంచాంగ దీక్షతో గణేశ యాగము, అనంతరం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక శివాభిషేకం, సహస్ర మోదకాలతో సహస్రనామార్చన,ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో శ్రీమతి నాంపల్లి నాగ శ్రీ బృందం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం గణపతి స్వామి వారికి రాజ దర్బారు సేవవైభవంగా నిర్వహించారు. భక్తులకు మధ్యాహ్నం, రాత్రి వేళల్లో మహా అన్నదానాన్ని నిర్వాహకులు నిర్వహించారు.పూజ కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు గజవాడ అనంతశర్మ, శ్వేతార్క దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి, మనోజ్ త్రిపాటి ,హరికృష్ణస్వామి నిర్వహించగా, దేవాలయ కార్యకర్తలు ఉమాదేవి, ఉమారాణి, భాగ్యలక్ష్మి, రాధా, సుజాత, సులోచన, సునీత, అనురాధ, వెంకట, గంటా సీనమ్మ, విజయ, కోటి, కవిత , సాయి తేజ, స్వరూప్ చంద్ ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్, ఆధ్వర్యంలో పూజ, అన్నదాన కార్యక్రమాలు తమ సహాయ సహకారాలు అందించారు.







## సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



### వికలాంగుల, చేయూత పెన్షన్ల మహా గర్జన
### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భూపాలపల్లి
### జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 21 మేజర్ న్యూస్:సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని వికలాంగుల, చేయూత పెన్షన్ల మహా గర్జన నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ సీనియర్ నాయకులు అంబాల చంద్ర మౌళిమాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరైమాట్లాడు తూ గతంలో పరేడ్ గ్రౌండ్ లో జరిగిన ధర్మ యుద్ధాన్ని, విశ్వరూపాన్ని తలపించేలా వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను నిర్వహించడం జరుగుతుందని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో నిర్వహించబోతున్నా ఈ మహా గర్జనకు 50 లక్షల కుటుంబాలకు అసరా పెన్షన్దారుల సమస్యను పాలక, ప్రతిపక్షాలు విస్మరించిన ఈ సమయంలో మనం నిర్వహించబోయే ఈ మహా గర్జనను సవాలుగా ప్రతి ఒక్కరూ జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర గ్రామ ప్రతిఒక్క కార్యకర్త సవాల్ గా తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 9న జిల్లా నుండి ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం శంకర్ రవీందర్ శీను మహేందర్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు తూటిచర్ల దుర్గయ్య మాదిగ జిల్లా సీనియర్ నాయకులు నేరపటి అశోక్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు మంద కిరణ్ మాదిగజిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగమండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ మండల అధ్యక్షులు సిరిపంగ చంటి మాదిగ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ జిల్లా నాయకులు బోడికల శ్రీకాంత్ మాదిగ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట శంకర్ మాదిగ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం
## రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి



టేకుమట్ల ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని మండల రైతులు సద్విని యోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విడుదల చేసిన ప్రకటనలో మండలంలోని రైతులందరూ వ్యవసాయ యాం త్రీకరణ పరికరాల కొనుగోలుకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ ఆర్థిక సంవత్సరంలో (2025-26) గాను అర్హులైన మహిళా రైతులకు, ఎస్సీ ఎస్టీ సన్నకారు రైతులకు యాభై శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుందని, టేకుమట్ల మండలానికి 103 రకాల పనిముట్లను కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని ఏం కళ్యాణి తెలిపారు. అందులో భాగంగా నాలుగు రోటవేటర్స్,ఆరు కల్టివేటర్స్, ఒకటి స్పీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, రెండు డ్రెస్ కట్టర్స్, ఒకటి పవర్ టిల్లర్, ఒకటి స్ట్రా బేలర్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఇట్టి పథకాలకు అర్హత కలిగిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ట్రాక్టర్ పరికరాల కోసం ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలను దరఖాస్తు ఫారం తో జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని, మండల వ్యవసాయ అధికారి కి గాని అందజేసి పైన పేర్కొన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి తెలిపారు.

## రైతు లాభదాయకత పెంచేందుకు

# నానో యూరియాకు ప్రాధాన్యత ఇవ్వాలి

**రేగొండ పీఏసీఎస్‌లో జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు తనిఖీ**

**పత్రరంధ్రాల ద్వారా నేరుగా పంటలకు లాభం**

**ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, వరి పంటల్లో వాడాలని సూచన**

రేగొండ, ఆగస్టు 21, మేజర్ న్యూస్ (సూర్య) : రైతు లాభదాయకతను పెంచడానికి రసాయన ఎరువులకన్నా నానో యూరియాకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జే. బాపురావు సూచించారు. గురువారం ఆయన రేగొండ మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డితో కలిసి రేగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)ను సందర్శించి





యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా స్టాక్లు, ఈ-పాస్ మెషిన్ రికార్డులు, స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు నానో యూరియాను పిచికారి చేస్తే పత్రరంధ్రాల ద్వారా నేరుగా మొక్కలకు చేరి పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, వరి రైతులు దీనిని తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు. పంటల పెరుగుదల దశలను బట్టి యూరియా సరఫరా జరుగుతుందని బాపురావు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లిగోరి మండల వ్యవసాయ అధికారి జి. సారయ్య, పీఏసీఎస్ సీఈఓ జగన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్**

వర్ధన్నపేట ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. గురువారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివో సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీధర్, ఏపిఎం రమణ చారి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సంద






ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాల సహకారంతో నిరక్షరాసులైన వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు పదిమందికి ఒక వాలెంటర్ ను ఏర్పాటుచేసి చదువు నేర్పించాలని సూచించారు. సాయంత్రం అంగన్వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామాల వారిగా అక్షరాస్యతా లక్ష్యాలను నిర్దేశించి, అంగన్వాడీ, సామాజిక భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. వీఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీర్ టీచర్లు, ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునేవారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. ఆర్పీలు గుడికందుల సురేష్, జి శివకుమార్ లు ఉపాధ్యాయులకు వివోఏలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్, వివోఏల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ కు సన్మానం

కాటారం, ఆగస్టు 21, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండలం గంగారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తెలంగాణ గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి చైర్మన్ బెల్లయ్య నాయక్, భూపాలపల్లి శాసనసభ్యులు గంట సత్యనారాయణ, భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా అవార్డు పొందినందుకు గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓ, తోటి సిబ్బంది పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కార ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీ ఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



**ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో**

# ఆర్థిక సహాయం

**ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారునికి**

**10వేల రూపాయలు సహాయం**




కన్నాయిగూడెం, ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పగూడెం గ్రామనికి చెందిన మోడెం వంశీ ప్రపంచ పవర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సన్ జోషి కోస్టరికలో ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 05 వరకు సాన్ జోష్ కోస్టారిక దేశంలో జరుగునున్న అంతర్జాతీయ పవర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో ఇండియా తరుపున ఆడడానికి గతంలో సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఎంతో నమ్మకం తో పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా మోడెం వంశీని ఎంపిక చేసింది. ఈ టోర్నీలో పాల్గొనడానికి వంశీకి ఎంట్రీ ఫీ, వివిధ అవసరాల కోసం 4లక్షల50 వేల రూపాయలు అవసరం ఉన్నది అని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని ముప్పనపల్లి సహాయం టీం దాతల సహాయం 10వేల రూపాయలు జమ చేసి గురువారం రోజున ఫోన్ పే ద్వారా ఇవ్వడం జరిగింది.

## అక్షరాస్యత పెంచడానికే ఉల్లాస్

**ప్రాజెక్టు డైరెక్టర్ - రమేష్ రెడ్డి**



గీసుగొండ ఆగస్ట్ 21 మేజర్ న్యూస్ (సూర్య): సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు ఉల్లాస్ కార్యక్రమం తోడ్పడుతోందని ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం గీసుగొండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమంపై వివోఏ లకు,టీచర్స్ ,రిసోర్స్ పర్సన్ కు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పేందుకు ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కీలకమని ఆయన తెలిపారు.శిక్షణ పొందిన వివో ఏలు,మహిళా సంఘం ప్రతినిధులు,టీచర్స్ గ్రామంలోని నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్లో నమోదు చేయాలన్నారు.మండల స్థాయి రిసోర్స్ పర్సన్లు తమ మండలాల్లోని టీచర్లకు అక్షర వికాసం పుస్తకంపై శిక్షణ ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో టాస్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ఎంఈఓ వై.సాంబయ్య,ఆర్పిఎస్ తిరుపతి రెడ్డి,విజయేందర్,సారిక రాజగోపాల్, సీఆర్పీలు టీచర్లు వివోఏలు పాల్గొన్నారు.



# అక్షరాస్యత పెంచడానికే ఉల్లాస్

### శిక్షణలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ



నెక్కొండ, ఆగస్టు 21: సమిష్టి సహకారంతో 100% అక్షరాస్యతను సాధించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ ఉద్బోదించారు నెక్కొండ మండల కేంద్రంలో ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఏమి ఓ రత్నమాల అధ్యక్షతన మండలంలోని 39 గ్రామపంచాయతీల వివోలకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉల్లాస్ కార్యక్రమం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమాన్ని సందర్శించిన ఏ ఎం సుజన్ తేజ మాట్లాడుతూ అక్షరాస్యత సాధనలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ఎంఈఓ రత్నమాల మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వివోలు గ్రామ ప్రజల సహకారంతో 100 శాతం అక్షరాస్యతను సాధించే బాధ్యత ఉందని ఆయా గ్రామాల వివోలకు ఉందన్నారు.నెక్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాల్లో వాలంటరీ టీచర్స్ ను ఉత్తేజపరిచి 100 శాతం అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు. వయోజన విద్యపై వచ్చిన వివిధ కార్యక్రమాల గురించి, ఉల్లాస్ ప్రాముఖ్యతను వివరించారు. ఐకెపి ఏపీవో కిరణ్ మాట్లాడుతూ మహిళా సంఘాలను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని వివోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ నుండి అనిల్, రిసోర్స్ పర్సన్స్ ప్రతాప్, రామ్మోహన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





# పేద ప్రజలకు అండగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు



కన్నాయిగూడెం, ఆగస్టు 21(మేజర్ న్యూస్ సూర్య): ములుగు ప్రజల కోసం పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ వారికి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తున్న పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.పూర్తి వివరాల్లోకి వెళ్తే కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త బొగ్గుల ముత్తయ్య ఇటీవల కాలం లో మృతి చెందినారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారి కుటుంబ సభ్యులకి అండగా ఉంటానని మాట ఇచ్చినారు.ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిచారు. ఈ కార్యక్రమంలో కావిరి చిన్నికృష్ణ,పూజారి కిషోర్,మఠం వెంకటేష్,పూజారి శ్రీను,తడకల జగన్,శ్రీరాముల వెంకన్న, పాలకుర్తి వెంకన్న,వాసంపల్లిలక్ష్మీనారాయణ వాసంపల్ల ప్రవీణ్,బొగ్గుల మహేష్,బొగ్గుల సుధాకర్,నిమ్మకాయ లచ్చన్న,ఆకుతోట లచ్చన్న,మఠం శ్రీనివాస్,బొగ్గుల రామకృష్ణ,బొగ్గుల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బీజేపీ నేతల పరామర్శ



చిట్యాల, ఆగస్టు 21 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనికి చెందిన పర్లపెల్లి భద్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, పంచిక మహేష్, పెరుంమండ్ల రాజు, గజనాల రవీందర్, చింతల రాజేందర్, కేంసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఎర్రబెల్లి స్వర్ణ పుట్టినరోజు వేడుకలు

### వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట ఆగస్టు 21 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు పుట్టినరోజు వేడుకలు గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ వర్ధన్నపేట నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఆపద కాలంలో పార్టీని కాపాడి ప్రజా సేవే ఏకైక లక్ష్యంగా జీవిస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు గార్ల నాయకత్వంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హత నైపుణ్యం కలిగిన యువ నాయకత్వాన్ని బలపరుస్తూ భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా నిలిచారు.. ఈ కార్యక్రమంలో , తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,వర్ధన్నపేట పట్టణ మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుబ్బ యాకయ్య, ఎండీ షాబీర్, పోలుసనీ దేవేందర్ రావు,దుబ్బ ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ జంగిలి భాస్కర్, వర్దన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు నందిపక భాస్కర్, చేరిపల్లి బాబు, సమ్మెట రాంబాబు, యువ నాయకులు మంద రవీందర్, కుమారస్వామి, రాములు, రమేష్, శ్రీనివాస్ , రాజు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



కేసముద్రం,ఆగస్టు 21: కేసముద్రం స్టేషన్ కు చెందిన కొత్త సునీత్ అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.గురువారం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం స్టేషన్ కు చెందిన కొత్త శ్రీనివాస్ కుమారుడు సునీత్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.సునీత్ ఈనెల 19వ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయమున తన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.సునీత్ ఆచూకీ కోసం అతని కుటుంబ సభ్యులు వారి బంధువుల ఇండ్లలో వెతికినప్పటికీ ఎక్కడ ఆచూకీ లభ్యం కానందున శ్రీనివాస్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు.

# ముందస్తుగా నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత

### 150 కోట్లు రూపాయలతో మేడారంలో శాశ్వత పనులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి ఆగస్టు 19మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మేడారం శాశ్వత అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీకే ఘనత దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరను పునస్కరించుకొని సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ముందస్తుగా 150 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,పంచాయితి రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి జనగామ జిల్లా కార్యదర్శిగా దుంపల సంపత్

**పాలకుర్తి ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య)**



భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యదర్శిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన దుంపల సంపత్ ను నియమిస్తు బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డికి, జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి కి, కేవీఎల్ రెడ్డి కి, ఉడుగుల రమేష్ కి విద్యాసాగర్ రెడ్డి కి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచంద్ర రావు, మరియు జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో పార్టీ బలోపేతం చేసే విధంగా నడుస్తూ రాష్ట్ర, జిల్లా పార్టీ సహాకారంతో ప్రజా సమస్యల సాధికారత దిశగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేసిన దాత పోకల రవీందర్






**దేవరుప్పుల ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల 55 మంది విద్యార్థులకు గురువారం వాటర్ బాటిల్స్ అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోకల రవీందర్. ఈ సందర్భంగా దాత పోకల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకోవాలని చదువుతోపాటు సంస్కారం నైతిక విలువలు పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండి ఉన్నతమైన పౌరులుగా ఎదగడానికి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాత పోకల రవీందర్ ను శాలువతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ వారాల సోమరాజు ఉపాధ్యాయునిలు చైతన్య శ్రావణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాద్ డిఈఓ,రవీందర్ రెడ్డి పై చర్య తీసుకోవాలి

- విద్యార్థి సంఘాల డిమాండ్
- ఎస్సీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్
- టిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్



**దంతాలపల్లి,ఆగస్టు 21( సూర్య న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా డి ఈ ఓ రవీందర్ రెడ్డి పై చర్య తీసుకోవాలని ఎస్సి విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్,టిఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్ అన్నారు దంతాలపల్లి మండల కేంద్రంలో,డీఈఓపై ఏర్పాటు చేసిన నిరసన ప్రెస్ మీట్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, దంతాలపల్లి సెయింట్ మేరీ ప్రైవేట్ పాఠశాలకు కొమ్ముకాస్తూ డీఈఓ అపాఠశాలపై చర్య తీసుకోవడం లేదని, పాఠశాలలపై సమగ్రంగా,పర్యవేక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా వివరిస్తున్నాడని అన్నారు, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉండి సొంత పరిపాలన నడిపిస్తూ ఫోన్లో ద్వారానే పనిచేస్తూ అలసత్వం వ్యవహరిస్తున్న డీఈఓపై సమగ్ర విచారణ జరిపించి చర్య తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు,

లేనిపక్షంలో డిఈఓపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇకనైనా జిల్లా కలెక్టర్ ఆర్ జేడీ స్పందించి దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాలపై మరియు డీఈఓ రవీందర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు, సెయింట్ మేరీ పాఠశాలకు,లేజ్ డీడ్ లేకుండా అర్హత లేని, ఒరిస్సా తమిళనాడు కేరళ ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ ఫిట్నెస్ లేని బస్సులు తో నడిపిస్తూ అధిక ఫీజులను వసూలు చేస్తుందని ఆ పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ సంపత్ శ్రీనివాస్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సాయుధ పోరాటయోధుడికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ

**నెల్లికుదురుఆగస్టు21మేజర్ న్యూస్(సూర్య)**



మండలంలోని బంజర గ్రామానికి చెందినమాజీ సర్పంచ్ నెలకుర్తి వెంకట్ రెడ్డి తండ్రి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు సీతారాం రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని గురు వారం వారిస్వగృహంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళ పల్లిరవీందర్రావు, మాజీ ఎంపీభారత జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత వేరువేరుగా సీతారాంరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంటబారాస మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, బంజర గ్రామపార్టీ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్,శ్రీరామగిరిగ్రామపార్టీ అధ్య క్షులు డోనికెన శ్రీనివాస్, నరసింహుల గూడెం గ్రామపార్టీ అధ్యక్షులు తండా నరసయ్య, మాజీ సర్పంచ్ ఆధూరి కళాధర్ రాజ్,నాయకులు నాగరాజు, కొత్తపెల్లి రాములు, బాలాజీనాయక్, గొల్లపల్లి నరేష్, తీగల రామచంద్రు, ముత్యం వెంకన్న గౌడ్, బోడ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



**పాలకుర్తి ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య)**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో గురువారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాగాల నవీన్ రెడ్డి

**దేవరుప్పుల ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య):**



బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాగాల నవీన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ నియామక ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాగాల నవీన్ రెడ్డి భారతీయ జనతాపార్టీలో పలు కీలక పదవులు నిర్వహించారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన ను నియమించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు దశమంత రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. బిజెపి పార్టీ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన భాగాల నవీన్ రెడ్డికి జిల్లా మండల నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కార్యదర్శిగా సాయిని ఝాన్సీ నియామకం

**పెద్దవంగర, ఆగస్టు 21, (సూర్య న్యూస్)**



భారతీయ జనతా పార్టీ జనగాం జిల్లా కార్యదర్శిగా సాయిని ఝాన్సీ నియామకమయ్యారు. బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసి సాయిని ఝాన్సీ నూతనంగా జనగాం జిల్లా కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనకు జిల్లా కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ మరియు పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# యూరియా అందుబాటులో ఉంది రైతులు ఆందోళన చెందవద్దు: ఏవో దివ్య



**దేవరుప్పుల ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండలంలో సరిపడా యూరియా ద్రవరూప నానో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని దేవరుప్పుల మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య అన్నారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని సూచించారు. గురువారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని ఎరువుల దుకాణాలలో 62.64 టన్నుల యూరియా నిల్వలు కోలుకొండ సింగరాజుపల్లి దేవరుప్పుల ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉందని, నేడు దేవరుప్పుల కోలుకొండ డీలర్ షాపులకు కూడా వస్తుందన్నారు. నానో ద్రవరూప యూరియా కూడా అందుబాటులో ఉందని తెలిపారు. మండలంలో యూరియా కొరతలేదని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. నానో ద్రవరూప యూరియా ఎకరానికి 1 లీటరు 2 సార్లు పిచికారి చేస్తే ఒక బస్తా యూరియా వేసిన దానితో సమానమని రైతులు గమనించాలన్నారు. రైతులు యూరియాను దశల అవసరం మేరకు కొనుగోలు చేయాలని, సీజన్ మొత్తానికి సరిపడా ఎరువులు ఒకేసారి కొనుగోలు చేయవద్దని సూచించారు.



# గో బ్యాక్ మార్వాడి విశ్వకర్మ సంఘం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు21):-**

జనగామ పట్టణంలో విశ్వ కర్మ సంఘం ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్ అనే నినాదం కచ్చితంగా గ్రామాల నుండి మండలాల నుండి తరిమికొట్టాలి ఎందుకంటే మన దేశంలో ఎక్కడో రాజస్థాన్ నుంచి వచ్చి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గ్రామాల మండలాల ఎంచుకొని ముందుగా టీ కొట్టు మరియు స్వీట్ షాపులుగా మొదలుపెట్టి అక్కడి నుండి వాళ్ళ దందాలు మొదలవుతాయి కావున మన విశ్వకర్మ జాతీయులు సమయం వచ్చేసింది ఏ ఊరు మండలంలోనైనా గ్రామం లోనైనా ఈ మార్వాడి వాళ్లు ఎట్టి షాపులు పెట్టకుండా అడ్డుకోవాలి కట్టుదిట్టంగా ఎదుర్కోవాలి మన గ్రామాలలో మన తాతల ముత్తాతలు నుండి మన కులవృత్తి చేసుకుంటూ మన జీవనాన్ని సాగిస్తున్నాం పాతాళముత్తాతలు నుండి మనము ఆర్థికంగా లేనందున విద్య పరంగా వెనుక పడ్డాం అందుకని మన కులవృత్తిని నమ్ముకున్నాం ఇప్పటికైనా ఆలోచించి మన కులవృత్తి చేసుకునేవాళ్లు ఆ మార్వాడి వాళ్ళ షాప్ లో ముందు కాకుండా మన ఊర్లో ఎక్కడో ఒక షాప్ పెట్టుకుని జీవనం సాగించాలి ఆ మార్వాడి వాళ్లు చెప్పే పని చేయకూడదు మనవాళ్లు మార్వాడి వాళ్లకు తుత్తులుగా మారదు ఆ మార్వాడి వాళ్లు చెప్పే పని బంగారం పని గాని వెండి పని గాని చేయకూడదు ఎందుకంటే మనం చేయకుంటే ఆర్డర్లు పట్టుకోలేడు మనం అప్పటికప్పుడు చేసే పనులు కొన్ని ఉంటాయి . అప్పుడు మార్వాడి నుంచి వచ్చే పని చేయకూడదు మనవాళ్లు మార్వాడి వాళ్ళ దగ్గర చేయించుకున్న వస్తువులు రిపేర్ గా వస్తే చేయకూడదు అప్పుడు కష్టమర్కు అర్థమవుతుంది మన ఊరు చారి దగ్గర వస్తువు చేయించుకుంటే ఏదైనా రిపేర్ అప్పటి కప్పుడు చేసి ఇచ్చేవాడు కదా అనుకుంటారు జర ఆలోచించండి విశ్వకర్మ సోదరులారా మన వృత్తిని కాపాడుకుందాం మన బ్రతుకుదీరును కాపాడుకుందాం ప్రతి ఒక్కరు ముందుకొచ్చి ఈ మార్వాడి ఆగడాలను అరికడదాం,

## యోగా ఇన్ స్పెక్టర్ విధుల గైర్హాజర్ పై అదనపు కలెక్టర్ ఆగ్రహం

### - చర్యలు తీసుకోవాలంటూ ఆదేశం



**భీమదేవరపల్లి, ఆగస్టు 21(మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల లో యోగ ఇన్స్ట్రక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న సురేష్, గత కొన్ని రోజులుగా విధులకు గైర్హాజర్ అవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో గురువారం ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగ ఇన్స్ట్రక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని హోమియో వైద్యాధికారిణి డా. సరిత ను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలు శారీరక రుగ్మతల బారిన పడకుండా హోమియో వైద్యశాలలో హెల్త్ వెల్ నెస్ సెంటర్ల ను ఏర్పాటుచేసి యోగ శిక్షణ అందిస్తున్నామన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంటనే యోగ ఇన్స్ట్రక్టర్ కు మెమో జారీ చేయాలని డా. సరితకు ఆదేశాలు జారీ చేశారు.

# 20 నెలలైనా అమలు కాని కాంగ్రెస్ హామీలు

**- 23న చలో హైదరాబాద్**

**- ఇందిరా పార్కులో నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయండి**

**- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్**

**పాలకుర్తి ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య)**
ఉపాధ్యాయుల విశ్వాసాన్ని సర్కార్ కోల్పోయిందని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు.గురువారం పాలకుర్తి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్న ప్రధాన డిమాండ్ తో ప్రభుత్వం పై పోరుకు 16 సంఘాల ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి( యూఎస్పిసి ) నేతృత్వంలో ఈనెల 23న చలో హైదరాబాదుకు పిలుపునిచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్నది. 15 రోజులలో డిఏలు విడుదల చేస్తామని,నెల రోజుల్లో పెండింగ్ బిల్లులు, ఆరు నెలలలో పిఆర్సి, హెల్త్ కార్డు లు ఇస్తామని, సిపిఎస్ ను రద్దు చేస్తామని ఎన్నికల అప్పుడు ఈ హామీలు ఇచ్చిందని ఆయన అన్నారు. అన్నింటినీ విస్మరించింది. జిపిఎఫ్ సహా ఏ బిల్లులు విడుదల చేయకపోవడం శోచనీయం, అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు దయనీయ పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, ప్రభుత్వం ఉపాధ్యాయుల విశ్వాసం కోల్పోయింది.విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు సమస్యలు చెప్పుకుందామంటే, వినతి పత్రాలు ఇద్దామంటే ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేకుండా పోయింది. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని అన్నారు. రూపాయలు 398 తో పని చేసిన టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి,40 మంది కంటే ఎక్కువ ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక టీచర్ ఉండాలి. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను విడుదల చేయాలి. 2023 జూలై 1 నుంచి పిఆర్సి ని అమలు చేయాలి. అర్హతలు ఉన్న ప్రతి ఎస్జీటీకి పిఎస్ హెచ్ఎం గా పదోన్నతుల అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ మంత్రులు, అధికారుల కమిటీలు వేసిన పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశల వారి ఉద్యమాన్ని చేపట్టాలని యూఎస్పీసీ నిర్ణయించింది,మొదటి దశలో మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరండాలు సమర్పించడం జరిగిందని,ఆగస్టు 1న జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. చివరి దశలో ఈనెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చొరవచూపి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



# పగిడిపాల అంజనేయులుకు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం

**- పాలకుర్తి ప్రాంతానికి గర్వకారణం పలువురి అభినందనలు**

**పాలకుర్తి ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య)**



జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికి చెందిన పగిడిపాల అంజనేయులును తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారం వరించింది. విశ్వవిద్యాలయం 2023 సంవత్సరానికి గాను ఎంపిక చేసిన 48 మంది కీర్తి పురస్కార విజేతల జాబితాను విడుదల చేసింది. అందులో రచయిత అంజనేయులుకు జీవిత చరిత్ర విభాగంలో చోటు దక్కింది. అంజనేయులు “అలలెత్తిన కలల ప్రపంచం” పేరుతో మలేసియా తెలుగు సంఘం పూర్వ అధ్యక్షుడు డాక్టర్ అచ్చయ్య కుమార్ రావు జీవిత చరిత్రను వ్రాసారు. “స్మరణ” మలేసియా లోని తెలుగు అడ్వకేట్ అప్పా రావు చరిత్ర, “ఉదయ రాగం” హైదరాబాద్ తో ప్రముఖుల జ్ఞాపకాలు, “రెప్ప వాల్చని కాలం” ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి కోవిడ్ అనుభవాలు ఆయన వ్రాసిన ఇతర గ్రంథాలు. మలేసియా తెలుగు వారి మీద పరిశోధనాత్మక వ్యాసాలు, సామాజిక అంశాల మీద విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాసారు. అంజనేయులు ప్రస్తుతం హైదరాబాద్ లో పత్రికా రంగంలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా అంజనేయులును సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, అడుగు డిజిటల్ మీడియా చీఫ్ ఎడిటర్ డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, కాంగ్రెస్ ఓ బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులి గణేష్, బహుజన కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు గుమ్మడిరాజు సాంబయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

# లింగాకర్షణ బుట్టలపై అవగాహన సదస్సు




**- ఉచితంగా బుట్టల పంపిణీ**

**దేవరుప్పుల ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల పరిధి సమీప గ్రామమైన వస్తకొండూరులో పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల నివారణకు, పంట నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగపడతాయని గుండాల ఎల్డిసి ప్రతినిధి అఖిలేష్, ఏవో సూరజ్, మారి పియూ మేనేజర్ మల్కాపురం ప్రమోద్ అన్నారు. మండలంలోని వస్తకొండూరు గ్రామంలో రైతులకు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ, నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లూయిస్ డ్రెఫస్ కంపెనీ ఆధ్వర్యంలో మోడర్న్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి పంటలో గులాబీ రంగు పురుగులు అరికట్టడానికి రసాయనాలు వాడకుండా ఒక ఎకరానికి ఎనిమిది నుంచి పది లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ పద్ధతులు, ముందస్తు జాగ్రత్తలు, సమర్థవంతమైన నియంత్రణ మార్గాలపై నిపుణులు క్లుప్తంగా వివరించారు. పత్తి పంటను కాపాడుకోవడంలో సమయానికి చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు. లింగాకర్షణ బుట్టల యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను రైతులకు వివరించారు. వ్యవసాయంలో సమగ్ర పంట సస్యరక్షణ విధానాల గురించి వివరించారు. పత్తి పంటలో అధిక దిగుబడి సాధించుటకు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. పత్తి పంటలో వచ్చే తెగుళ్లు, గులాబీ రంగు పురుగు పత్తి పంటలో ప్రధాన సమస్య కాబట్టి లింగాకర్షణ బుట్టల సహకారంతో నివారించవచ్చని తెలిపారు. ఎల్డిసి సంస్థ వారు బీసీఐ రైతులకు లింగాకర్షణ బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు.

కాబట్టి రైతులు తప్పనిసరిగా పత్తి పంటలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీశైలం, ఎల్డిసీ ప్రతిదీ అఖిలేష్, మారిసంస్థ పియూ మేనేజర్ మల్కాపురం ప్రమోద్, పియూ కోఆర్డినేటర్ పేరపు నరేష్, పాలడుగు మహేష్, గుగులోతు తిరుపతి, ధరావత్ గణేష్, కాలి అనిల్ కుమార్, బుంగ శిరీష, ఏలూరి మనోజ తదితరులు ఉన్నారు.

# మల్యాలలోనే హార్టీకల్చర్ యూనివర్సిటీ

**- ఎమ్మెల్యే డా” భూక్యా మురళి నాయక్**



**మహబూబాబాద్ ఆగస్టు 21 మెజర్ న్యూస్ (సూర్య)**
మల్యాల గ్రామంలోనే హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, కొంత మంది ఇక్కడి నుండి తరలించేందుకు యత్నం చేస్తున్నారని,ఇలా చేస్తే ఉద్యమిస్తాం అని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. గురువారం సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కలిసి విషయాన్ని తెలియజేశారు. కొంతమంది వేరే నియోజకవర్గం తరలిస్తున్నారని తెలిసిందని, ఇలాంటివి జరిగితే ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం అని తెలిపారు. యూనివర్సిటీకి కావాల్సిన సరిపడా స్థలం ఉందని తెలిపారు.మల్యాల గ్రామం పరిశోధన లకు కేరాఫ్ గా ఉందని ,దేశంలోనే గ్రామం కు గుర్తింపు ఉందన్నారు. దీనికి స్పందించిన ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి మల్యాలలో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కావలసిన స్థలాన్ని పరిశీలించి మల్యాల గ్రామం లోనే ఏర్పాటు చేయాలని అక్కడ నుండి వేరే ప్రదేశానికి మార్చకూడదని ఆదేశించారు.దానికి కావలసిన స్థలానికి సంభందించిన విషయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా”భూక్యా మురళి నాయక్ తో చర్చించి మల్యాల అఖిలపక్ష నాయకులకు హామీని ఇచ్చారు.దీంతో మల్యాల గ్రామా నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. హార్టికల్చర్ యూనివర్సిటీ విషయం లో మల్యాల గ్రామస్తులకు సహకరించిన ఎమ్మెల్యే డా” భూక్యా మురళి నాయక్ కి అభినందనలు తెలియజేశారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డిలు కేంద్ర మంత్రి జె పి నడ్డాతో భేటీ



**మహబూబాబాద్ ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య)**
తెలంగాణలో రోజు రోజుకు మరింత తీవ్రమవుతున్న ఎరువుల సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు రసాయనాలు,ఎరువుల శాఖ మంత్రి జే.పీ.నడ్డాకు విజ్ఞప్తి చేశారు.ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు గురువారం నడ్డాతో పార్లమెంట్ లోని ఆయన ఛాంబరులో భేటీ అయ్యారు. వానలు విస్తారంగా కురిసి వరి నాట్లు పడుతున్న ఈ కీలకమైన సమయంలో ఎరువుల కొరత కారణంగా రైతులు పడుతున్న కష్టాలు,బాధల గురించి కేంద్ర మంత్రి నడ్డాకు సురేష్ రెడ్డి, రవిచంద్రలు వివరించారు.ఖరీఫ్ సీజనులో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతుండగా

రైతుల విలువైన కాలమంతా ఎరువుల కోసం క్యూలు కట్టి పడిగాపులు పడాల్సి వస్తున్నదని మంత్రి నడ్డా ముందు ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచందద్రలు తమ ఆవేదన వెలిబుచ్చారు.వ్యవసాయ అవసరాలకు సరిపడు ఎరువులను (యూరియా) తెలంగాణకు వెంటనే అందేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ సురేష్ రెడ్డి, రవిచంద్రలు నడ్డాకు వినతిపత్రం సమర్పించారు.

# నిద్రమత్తులో అటవీ అధికారులు

**- అర్ధరాత్రి మట్టి తరలింపు**
**- అటవీ అధికారులకు వినిపించని మిషన్ల మోత**
**- అధికారుల నిర్లక్ష్యంపై పలు అనుమానాలు**

**ఇనుగుర్తి, ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య):**
ఇనుగుర్తి మండలోని ఇనుగుర్తి నార్త్ బీట్ లో అటవీ అధికారుల అండదండలతో మోరం దందా జోరుగా సాగుతుంది.గొడ్డలి పట్టుకోని అడవికి వేలితెనే సహించని అటవీ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ నుండి యంత్రాలతో మట్టి తరలిస్తున్న పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న తమ సొంత భూమిలో మట్టి తీసుకుంటేనే అడ్డుకునే అటవీ అధికారులు ఏకంగా అటవీ భూమిలో దర్జాగా మట్టి త్రవ్వకొని తరలించడానికి ఓ అధికారి సహకరిస్తున్నట్లూ సమాచారం.గతంలో అక్రమ మట్టి తరలింపుపై ఉన్నత అధికారులు సంబధిత అధికారిపై చర్యలు తీసుకున్న ఆ అధికారి తీరు మారడం లేదు.రాత్రి పగలు విధులు



నిర్వహిస్తున్నాం అని చెప్పుకునే అధికారులు కొత్తగా పోడు చేస్తున్న,అక్రమంగా మట్టి తరలిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు

వ్యక్తం అవుతున్నాయి. అక్రమంగా మట్టి తరలించిన వారిపై మరియు అందుకు సహకరించిన అధికారిపై తగిన చర్యలు తీసుకొని అటవీ సంపాదన కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**నర్సంపేట ఆగస్టు 21 మేజర్ (న్యూస్ )సూర్య**



ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ మైనార్టీ సెల్ ముఖ్య నాయకులు గులాం మహమ్మద్-ఆసియా దంపతుల 25వ వివాహ దినోత్సవ వేడుకల్లో పాల్గొని దంపతులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అజహార్ గ్రామ అధ్యక్షుడు నజీర్ పార్టీ నాయకులు డాక్టర్ గులాం నబీ, కలీం పాషా, మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా చింత సృజన్ కుమార్

**దేవరుప్పుల ఆగస్టు 21 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత సృజన్ కుమార్ భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా చింత సృజన్ కుమార్ మాట్లాడుతూ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడి నియమాకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు దశమంత రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి పార్టీ జిల్లా ముఖ్య నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్టీ విస్తరణ కోసం పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయపరుస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. బిజెపి పార్టీ జిల్లా నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చింత సృజన్ కుమార్ కు జిల్లా మండల నాయకులు పలువురు శుభాభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

**- పల్లె దావకానను సందర్శించిన ఎంపీడీవో వేణుమాధవ్**





**పెద్దవంగర, ఆగస్టు 21, (సూర్య న్యూస్)**
ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా ఎంపీడీవో వేణుమాధవ్ తనిఖీ చేశారు. గురువారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, విద్యార్థుల యొక్క హాజరు రిజిస్టర్ లను, మరియు మధ్యాహ్న భోజన మెనూ వివరాలను తెలుసుకొని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల పైన ఉన్నదని తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. అనంతరం పల్లె దావఖానను సందర్శించి సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

# రిహాన్ మెస్సీ మాణిక్యం పుట్టినరోజు కానుకగా విద్యార్థులకు డైరీల పంపిణీ

## - ముఖ్యఅతిథిగా ఆత్మకూరు ఎంఈఓ ఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు

**ఆత్మకూరు ఆగస్టు 21, మేజర్ న్యూస్ (సూర్య):**



గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు దినచర్య పుస్తకాల( డైరీ) పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ దినచర్య (డైరీ )పుస్తకాల ద్వారా విద్యార్థులు ప్రతిరోజు గృహపాఠాలు( హోంవర్క్) రాయడంతో పాటు, తల్లిదండ్రులు కూడా పిల్లల అభ్యాసన పరిస్థితిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని పాఠశాల సిబ్బంది అభిప్రాయపడ్డారు. దీని వలన విద్యార్థుల్లో రచనా నైపుణ్యం, పఠనశక్తి మరింత అభివృద్ధి చెందుతుందని భావించారు.ఈ పుస్తకాలను పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎ. భాగ్యమ్మ మనుమడు రిహాన్ మెస్సి మాణిక్యం జన్మదినం సందర్భంగా పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు ఎం ఈ ఓ ఎన్. విజయ్‌కుమార్ హాజరై విద్యార్థులకు సలహాలు సూచనలు తెలియజేశారు అభ్యాసనా నైపుణ్యాలకు కొత్త అడుగుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల నిర్మలకుమారి, ఉపాధ్యాయులు సమత, రాజు, సోమయ్య, రజితాదేవి, కర్ర సుజాత, కేతిడి సుజాత, జోసెఫిన్, వసంత, ప్రసూన, రవి, శేఖర్, భాగ్యమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం జెడ్ పి హెచ్ ఎస్ ఆత్మకూరు పాఠశాల ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# రైతుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వమే

## - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.

**నర్సింహుల పేట ఆగస్టు 21 సూర్యా మేజర్ న్యూస్.** కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వమే మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. రాష్ట్ర ముఖ్యమంత్రి కి రైతుల గురించి వ్యవసాయం పై కనీస అవగాహన లేదని విమర్శించారు మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు, సత్యవతి రాథోడ్.డోర్నకల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. గురువారం మండల కేంద్రం లో యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతుల వద్దకు వెళ్లి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.కేసీఆర్ పాలన రైతులకు ఒక స్వర్ణ యుగమని పది సంవత్సరాల పాలన కాలంలో ఎన్నడు కూడా యూరియా విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడలేదని అన్నారు.నేడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయం మీద కనీస అవగాహన లేకపోవడం తో పాటు ముందు చూపు లేకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



ఢిల్లీకి కప్పాలు కట్టే శ్రద్ధ రైతుల మీద పెట్టేవుంటే రైతులకు ఈ ఇబ్బందులు వుండేవి కావాని అన్నారు.మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యే లు ఎంపీ లు హైదరాబాద్ కే పరిమితము అయ్యారు తప్ప ఇక్కడి ప్రజల కష్టాలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు సకాలంలో యూరియా అందే విధముగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిపి నల్లమల రవిని సన్మానించిన దుర్గ శక్తి టెక్స్టైల్

**హసన్పర్తి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ (సూర్య).**



కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత డిసిపి నల్లమల రవిని గురువారం మహేంద్ర లు ఘనంగా సన్మానించారు. స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షల స్వతంత్ర దినోత్సవం సందర్భంగా..భారత ప్రభుత్వం అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులతోటి వారి ఉత్తమ సేవలకు గుర్తిస్తూ ప్రకటించిన ఇండియన్ పోలీస్ మెడల్ ను నల్లమల రవి అడిషనల్ డీసీపీ వరంగల్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కి ప్రకటించిన సందర్భంగా దుర్గాశక్తి మెగా టెక్స్టైల్ (కాకతీయ మెగాస్టార్ పార్కు ) చింతలపల్లి గీసుకొండ నల్లమల రవినీ సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ప్రెసిడెంట్ మస్న కుమారస్వామి సూరత్ సొసైటీ సెక్రటరీ పెద్దూరు మహేష్, ట్రెజర్ కట్ల కోమల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వర్క్ రంజిత్ కుమార్, కమిటీ సాదుల శైలజ విజయ్ కుమార్,మాచర్ల యాదగిరి,గుండా కోటేశ్వర్,యాకూబ్ రెడ్డి, కృప సాగర్, శ్రీనివాస్ రెడ్డి వస్త్ర పరిశ్రమకు సంబంధించిన తదితర కార్యవర్గ కమిటీ సభ్యులు కలిసి సన్మానించడం జరిగింది.

# యూరియా కోసం రైతన్నల కష్టాలు





**గార్ల అగష్టు 21 మేజర్ న్యూస్ ( సూర్య )**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రం లోని సొసైటీ కార్యాలయం లో యూరియా కోసం రైతులు మహిళలు చిన్న పిల్లలు తో సహా ఉదయం నుండే క్యూ లైన్ లో నిలబడి బారులు తీరి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యూరియా తీసుకోవడంలో తోపులాట జరగడంతో సీఐ రవికుమార్ ఎస్ ఐ రియాజ్ పాషా సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు.జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత ఉండటంతో మండలం లోని గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం తంటాలు పడుతున్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# ముల్కనూర్ నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

**భీమదేవరపల్లి, ఆగస్టు 21(మేజర్ న్యూస్ సూర్య):**



భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఎం. రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సాయిబాబు వర్ధన్నపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.

# రైతులకు యూరియా పంపిణీని పరిశీలించిన ఆర్డీఓ

**గార్ల అగష్టు 21 మేజర్ న్యూస్ ( సూర్య )**



మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యసాయ సహకార సంఘం లో రైతులకు యూరియా పంపిణి కార్యక్రమాన్ని ఆర్డీఓ కృష్ణవేణి పరిశీలించారు. రైతులు యూరియాను తీసుకోవడంలో సహనం తో ఉండాలన్నారు. ఆర్డీఓ వెంట సీఐ రవికుమార్ మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్ తహశీల్దార్ శారద ఎఓ రామరావు పంచాయతీ కార్యదర్శి కిషన్ ఉన్నారు.

# ఇల్లు కూలింది... ఇందిరమ్మ ఇల్లు కేటాయించండి

## ఎమ్మెల్యే దొంతిని వేడుకుంటున్న గురిజాల వితంతు మహిళ

నర్సంపేట ఆగస్టు 21 మేజర్ (న్యూస్) సూర్య



గురిజాల,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తన ఇల్లు పూర్తిగా నేలమట్టం అయ్యిందని, ఉండడానికి కనీసం నిలువ నీడ లేకుండా పోయిందని, కావున తక్షణమే స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వితంతు మహిళా మొగులోజు శారద గురువారం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డిని పత్రికా ముఖంగా వేడుకుంది. గతంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లీస్ట్ లో నా పేరు తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలైన అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టిచ్చి కానుకగా ఇస్తుందని, ఇందిరమ్మ ఇల్లుకు నేను వందకు వంద శాతం అర్హురాలునని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమైన తన ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే దొంతి మంజూరు చేయిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. గత కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సన్న బియ్యంతో సంతోషంగా ఉన్నానని, అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టిచ్చి ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని వితంతువు శారద విజ్ఞప్తి చేసింది.



# జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆహ్వానించిన తీజ్ కమిటీ సభ్యులు.



నర్సింహులపేట ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్

మండలంలోని బంజారా హిల్స్ యూనియన్ తీజ్ కమిటీ సభ్యులు గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ను కలిసి తీజ్ నిమజ్జన ఉత్సవానికి ఆహ్వానించారు.ఈనెల 24వ తేదీన తీజ్ నిమజ్జనానికి రావాలని తీజ్ కమిటీ ఎస్పీ ను తప్పక కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.ఎస్పీని కలిసిన వారిలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దస్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్, తీజ్ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షుడు భూక్యా రమేష్ నాయక్, కమిటీ సభ్యులు వీరన్న , రాజ్ కూమార్,శంకర్,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కుటీరం కోసం 25 వేల డొనేషన్ మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్ రెడ్డి.

నర్సింహులపేట ఆగస్టు 21 సూర్యా మేజర్ న్యూస్.



గురువారం మండల కేంద్రంలో గల వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్మిస్తున్నటువంటి అయ్యప్పల కుటీరం కోసం మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్ రెడ్డి గారు 25 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ నర్సింహుల పేటలో దైవకార్యంలో ఎప్పుడు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానని ఆ భగవంతుని చల్లని దీవెనలు గ్రామ ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్. అయ్యప్ప స్వామి మాల ధరించే భక్తులు ఏరానాగి రమేష్ మొగులగానే యాదగిరి ఫిల్లింగ్ స్టేషన్ యజమాని తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.



నర్సింహులపేట ఆగస్ట్ 21 సూర్య మేజర్ న్యూస్.

గురువారం మండలంలోని కొమ్ములంచ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ సలుగు నాగన్న మాతృమూర్తి సలుగు జయమ్మ ఇటీవల మరణించగా, నేడు వారి నివాసానికి చేరుకొని జయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,5000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి,డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు, సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ జటోత్ దేవేందర్, డొంకేన రామన్న,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,సలుగు నరసయ్య,మాజీ ఎంపిటిసి లింగ నాయక్,మాజీ సర్పంచ్ లు హెులీ,వంశీ,యాకన్న, మాజీ ఉప సర్పంచ్ రాముగౌడ్, యకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పి జిల్లా కన్వీనర్ రవిని పరామర్శించిన డి.ఎస్.పి రాష్ట్ర కార్యవర్గం

ఆత్మకూరు ఆగస్టు 21, మేజర్ న్యూస్ (సూర్య):





గురువారం ఆత్మకూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి తండ్రి నిన్నటి రోజు మైదం పోచయ్య మరణించి నందున విషయం తెలుసుకున్న ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం మైదం రవిని పరామర్శించి మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ,తమ ప్రగాఢ సంతాపం తెలియజేసి మృతుని శవయాత్రలో పాల్గొన్నారు. నివాళులు అర్పించిన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొదిల సాయి బాబా, ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, జిల్లా కన్వీనర్ మైదం రవి గారిని పరామర్శించి మీకు మీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని మనోధైర్యాన్ని ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రత్నాకర్, హన్మకొండ, జిల్లా నాయకులు కొట్టే యేసేబు, సలీం పాషా, కుమార స్వామి, బొచ్చు నాగరాజు, అమరేందర్,ప్రతాప్,రజినీకాంత్,జైపాల్, రాహుల్,కృష్ణ, తిరుపతి, ఎల్లస్వామి,ప్రవీణ్, క్రాంతి రాజ్, జానీ, సూర్యం, వరంగల్ జిల్లా కన్వీనర్, సునీల్, రవి, మురళి కృష్ణ, శివ కృష్ణ, డి ఎస్ యు ఉమ్మడి జిల్లా ఇంచార్జి పూరెల్ల విష్ణు తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్

## రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచన



శాయంపేట, ఆగస్టు 21, మేజర్ న్యూస్ సూర్య :

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం రోగులకు అందుతున్న సేవలను డ్యూటీ డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ కిట్లను కొరత లేకుండా చూసుకోవాలని ఆస్పత్రి సిబ్బందికి తెలిపారు.రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని, సరైన వైద్య అందించి రోగుల పట్ల బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దముప్పారం సెక్టార్ సూపర్వైజర్ గా కవిత - తూర్పు తండా సెంటర్ పరిశీలన

దంతాలపల్లి ఆగస్టు21,(సూర్య న్యూస్)



మండలం పెద్ద ముప్పారం సెక్టార్ కు అంగన్వాడి సూపర్వైజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కవిత తూర్పు తండా అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు ఉన్నతాధికారులు ఇచ్చినటువంటి సలహాలు సూచనలు నూతన విధానాలను తెలియజేశారు, సమయం పాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



## కస్తూర్బా విద్యాలయంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**భీమదేవరపల్లి, ఆగష్టు 21(మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తహసిల్దార్ కార్యాలయాన్ని, ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించారు. విద్యాలయంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్, వంటగది, ఆహార పదార్థాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే కూరల్లో నీళ్లు ఎక్కువగా ఉన్నాయని, ఫుడ్ పాయిజన్ కాకుండా నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ ఓ జ్యోతి కి సూచించారు. అక్కడి నుంచి ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఔషధ నిల్వలు, ఫీవర్ సర్వే, సుఖ ప్రసవాలు, తదితర అంశాల నమోదు తీరును డా. ప్రదీప్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.

ఉనికిచర్ల లో ఇసుక బజార్ ఏర్పాటు

ధర్మసాగర్ మండలంలోని ఉనికి చర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారుల కోసం గత మూడు రోజుల క్రితం ఇసుక బజార్ ను ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేవారు ఇసుక బజారును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1 టన్ను ఇసుక రూ. 1000 ఉంటుందని, రవాణా ఖర్చులు అదనంగా చెల్లించాలన్నారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 9909 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 7 వేల ఇండ్లు గ్రౌండింగ్ పూర్తయ్యాయని తెలిపారు. 12 ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తయినట్లు వెల్లడించారు. త్వరలో భూ భారతి దరఖాస్తులను పరిశీలిస్తామని, వారసత్వం, మ్యుటేషన్, మిస్సింగ్ సర్వే నంబర్ల దరఖాస్తులను దశలవారీగా పరిశీలించి, సర్వే అనంతరం పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా విక్రయాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**యూరియాకు బదులు నానో యూరియాను వాడండి**
**మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయనిర్మల.**
**మండల వ్యవసాయశాఖ అధికారి జక్కుల ఉదయ్ కుమార్.**



**కొత్తగూడ ఆగష్టు 21 (మేజర్ న్యూస్ (సూర్య)**
కొత్త గూడ మండలములోని పోగుళ్లపల్లి ప్రాథమిక సహకార సంఘం సొసైటీని,ఓటాయి మహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ లను జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం.విజయ నిర్మల, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈపిఓఎస్ నిల్వలు, భౌతిక నిల్వలు, ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్ లోని నిల్వలను చెక్ చేయడం జరిగింది. వచ్చిన యూరియా బస్తాల పంపిణి ని పరిశీలించారు. డీలర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ స్టాక్ బోర్డు, రిజిస్టర్, బిల్ బుక్స్, తదుపరి వివరాలను తెలియపరచాలని,స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఉదయాన్నే షాప్,లనుతెరవాలని.రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని అన్నారు. ఎరువులు తీసుకునే ప్రతి రైతుకు రసీదు తప్పక ఇవ్వాలని.రసీదు ఇవ్వకుండా, యూరియా అధిక ధరలకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పోగుళ్లపల్లి గ్రామంలో ఉన్న పిఎసిఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం ఉన్న రైతులకు నానో యూరియా వాడకం పై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయనిర్మల, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ లు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, ఏఈఓలు వినోద్, అరవింద్, యశ్వంత్ లు పాల్గొన్నారు.



## బీజేవైఎం కుమారుని పుట్టినరోజు వేడుకకు హాజరైన బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డా.పగడాల మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు





**ఆత్మకూరు ఆగస్టు 21, మేజర్ న్యూస్ (సూర్య):**
గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన బీజేవైఎం ఊగ సాయికృష్ణ రచన దంపతుల పుత్రుడు ఆయాన్ష్ రాజ్ మొదటి పుట్టినరోజు వేడుకకు బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఆశీర్వదించి కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ,బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ ,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ,ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవన్ ,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బలవంతుల రాజు ,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ,మండల నాయకులు పీసాల సాంబయ్య ,వజ్ర రవికుమార్ జక్కుల మహేందర్ బిజెవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి రెడ్డి అధ్యక్షులు బూత్ అధ్యక్షులు వేముల సురేష్ ,పోగుల యాదగిరి ,బోరీగం వీరన్న ,మాదిరెడ్డి సురేందర్ ,బత్తిని వీరస్వామి ,నకిన బోయిన రమేష్ ,బలభద్ర దినేష్ రాచర్ల నరేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు

**నెల్లికుదురు ఆగస్టు21 మేజర్ న్యూస్(సూర్య)**
మండలకేంద్రంలో మాల కులస్తులఆధ్వర్యంలో నూత ్నంగాప్రతిష్టచేసిన ముత్యాలమ్మ తల్లికిగురువారం అంగరంగ వైభవంగా మాలకులస్తులందరూ బోనాలు సమర్పించి,పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయమాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి అశోద భాస్కర్,మయ్య వెంకన్న,దాసరి యా కన్నా,గారఉపేందర్,పత్తి దర్గయ్య, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.